విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

బాలికలు, మహిళలపై హింసలు అరికట్టాలి

- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల కుమారి

విశాలాంధ్ర - గణపవరం: ఈ సమాజంలో బాలికలు, మహిళలపై ఎక్కువగా హింసకు గురవుతున్నారని దీనికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని దీనిని అరికట్టడానికి మనమందరం కృషి చేయాలని శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులకు "బుట్ట బొమ్మ" అనే మహిళ అక్రమ రవాణా గురించి సినిమా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికార విభాగం సభ్యులు డాక్టర్ కె స్వరూప రాణి, డాక్టర్ సిహెచ్ చైతన్య, అధ్యాపకులు ఎంవిఎం బి శ్రీనివాసరావు, కె.వి గణేష్ కుమార్, షేక్ అన్సారి, బి.రేవతి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే నూతన కార్యవర్గంలో జంగారెడ్డిగూడెం విలేకరులకు స్థానం

విశాలాంధ్ర, జంగారెడ్డిగూడెం: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపియూ డబ్ల్యుజే) నూతన కార్యవర్గం లో జంగారెడ్డిగూడెం జర్నలిస్టులకు చోటు లభించింది. శుక్రవారం ఏలూరు సారథి కళ్యాణ మండపంలో ఏపియూడబ్ల్యుజే నూతన కార్యవర్గం ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా కె.పి. కె.కిషోర్, ప్రధాన కార్యదర్శి గా వి. కె.కిషోర్ , జిల్లా సంయుక్త కార్యదర్శి గా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన విశాలాంధ్ర విలేకరి కె.వెంకట్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వార్త విలేకరి కే.వి. రమణారావు, గోపీకృష్ణ విలేకరి ఎం.గంగరాజు, స్టేట్ టైమ్స్ విలేకరి ఎల్.వి.నాగ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో స్థానం పొందిన విలేకరులను ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ కార్యవర్గ సభ్యుడు వాసా సత్యనారాయణ, ఏపియూడబ్ల్యుజే రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.వి.భాస్కరరావు, యూనియన్ సభ్యులు శనివారం అభినందించారు.

చుక్కనశ్రీ చిరస్మరణీయుడు

విశాలాంధ్ర -భీమవరం: చుక్కనశ్రీ మృతి నాటక రంగానికి తీరని లోటని, ఆయన ఎన్నో సాంఘిక పౌరాణిక చారిత్రాత్మక నాటకాలు వేసి ఉమ్మడి రాష్ట్రంలో పేరు తెచ్చుకున్న గొప్ప కళాకారుడని పలువురు వక్తలు కొనియాడారు. ప్రముఖ రంగస్థలం కళాకారుడు కవి రచయిత చుక్కనశ్రీ సంస్మరణ సభ స్థానిక ఛాంబర్ కామర్స్‌లో జవ్వాది దాశరథి శ్రీనివాస్ నిర్వహణలో శనివారం నిర్వహించారు. ముందుగా చుక్కన శ్రీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ బొమ్మిడి నారాయణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ చాణిక్య ఏకపాత్ర ద్వార రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రదర్శించి వేలాది బహుమతులు తెచ్చారని గుర్తుచేశారు. ఆయన ఎన్నో కవితలు కథలు నాటకాలు వ్యాసాలు వ్రాశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎ.పి.ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతా రాంప్రసాద్, మామిడిపల్లి సత్యనారాయణ, రాయప్రోలు శ్రీనివాసమూర్తి, బుద్ధాల వెంకట రామారావు, లింగం సత్యనారాయణ, తిరుమల కామేశ్వరరావు, గుండా రామకృష్ణ, చవ్వాకుల సత్యనారాయణ, మానాపురం సత్యనారాయణ, గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, చంద్ర, చాంద్ బాషా, చుక్కనశ్రీ పాల్గొన్నారు.

బాలుడి వైద్యానికి సీఎం ఆర్థిక సాయం

విశాలాంధ్ర - లింగపాలెం : మెదడుకు సోకిన వ్యాధితో మంచానికే పరిమితమైన ఆరేళ్ళ గీతిక్ జ్యోయల్‌కు సీఎం జగన్ రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందించారు. భోగోలుకు చెందిన తాడేపల్లి మహేష్, అనితపాల్ దంపతులుది పేద కుటుంబం. కూలి పనులు చేసుకుని జీవిస్తుంటారు. వీరికి పుట్టిన బిడ్డకు మెదడు వ్యాధి సోకింది. కళ్ళు కనిపించవు. తల్లిదండ్రులలో ఒకరు పనిమాని కొడుకు దగ్గర కాపలా ఉండాల్సి వస్తుంది. తమ శక్తికి మించి కొడుకు వైద్యం కోసం ఖర్చు పెట్టినా వ్యాధి నయంకాలేదు. ఇటీవల సీఎం నూజివీడు పర్యటనకు వచ్చినప్పుడు లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ వ్యాధితో బాధపడుతున్న బాబును, తల్లిదండ్రులను సీఎం వద్దకు తీసుకువెళ్ళి పరిస్థితి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఆర్థిక సాయంతోపాటు, మెరుగైన వైద్యం చేయించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను ఆదేశించారు. దీంతో కలెక్టర్ రూ.లక్ష నగదు సాయాన్ని కుటుంబానికి అందించారు. మెరుగైన వైద్యం చేయించేందుకు చర్యలు చేపట్టారు.

జె.అన్నవరంలో నాటు సారా స్థావరాలపై ఎస్ఈబీ అధికారుల దాడులు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం మండలంలో ప్రత్తిపాడు ఎస్ఈబి సిఐ పి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. మండలంలోని జె అన్నవరం గ్రామంలో కొండ ప్రాంతాలలో నాటు సారాయి తయారీకి వినియోగించే 400 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి 5 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ అశోక్ తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన కడలి శ్రీను అనే వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఈబి సిఐ పి అశోక్ తెలిపారు. ఈ దాడుల్లో ప్రత్తిపాడు ఎస్ఈబి ఎస్ఐ బి శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణార్జున, వెంకన్న దొర కానిస్టేబుల్స్ వీరభద్రరావు, రాంబాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బోరుల అవినీతి ఫిర్యాదుపై దర్యాప్తు

విశాలాంధ్ర - లింగపాలెం : మఠంగూడెంలో జలకళలో వేసిన బోరులలో అవినీతి అక్రమాలు జరిగాయని గ్రామానికి చెందిన జాస్తి లక్ష్మీనారాయణ ఫిర్యాదుపై శనివారం గ్రామంలో విచారణ చేపట్టారు. ఈనెల 10న ధర్మాజీగూడెంలో జరిగిన స్పందనలో వీటిపై జాయింట్ కలెక్టర్ లావణ్యకు ఫిర్యాదు చేయటంతో ఈమె డ్వామా విజిలెన్స్ అధికారులను దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాలతో డ్వామా విజిలెన్స్ అధికారిణి విజయలక్ష్మి, గ్రామీణ నీటిపారుదల శాఖ డిఇ రమేష్, రెవెన్యూ అధికారులు దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో ఘంటా రామచంద్రరావు, వ్యవసాయ భూమిలో జలకళలో బోరు వేయకుండా నగదు డ్రా చేశారని, దీంతోపాటు గ్రామంలో వేసిన ఇతర బోరులలో అక్రమాలు జరిగాయని జాస్తి లక్ష్మీనారాయణ ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా అధికారులు ఇరు వర్గాల నుంచి వివరాలు తీసుకున్నారు. జలకళలో వేసిన బోరులను తనిఖీ చేశారు. బోరుల లోతునుకొలతలు తీశారు. ఎన్ని బోర్లు వేశారు, వీటికి ఎంత ఖర్చు చేశారనే విషయాలను సేకరించారు. దర్యాప్తు చేసిన అంశాలను ఉన్నతాధికారులకు అందచేస్తామని విజిలెన్స్ అధికారిణి పేర్కొన్నారు. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేస్తున్నట్టు తెలిపారు.

మహా ధర్నా జయప్రదం చేయండి

చలసాని వెంకట రామారావు

విశాలాంధ్ర నూజివీడు: ఈనెల 27,28 తేదీల్లో జాతీయస్థాయి రైతు సంఘాల సమన్వయ కమిటీ, ట్రేడ్ యూనియన్ల జాతీయ వేదిక పిలుపుమేరకు గవర్నర్ కార్యాలయాల వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని వెంకట రామారావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నూజివీడు అమర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర రాజధానులలో 26, 27, 28 తేదీలలో జరప తలపెట్టిన మహా ధర్నాలను విజయవాడ జింఖానా గ్రౌండ్ లో 27, 28 తేదీలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారని అయినా మోదీ ప్రభుత్వ విధానాలలో మార్పు రానందుకు నిరసనగా ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టుగా ఆయన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు, కార్మికులు వేలాది మంది పాల్గొననున్నారని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ వర్గాల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నదని సంపదను సృష్టిస్తున్న శ్రామిక ప్రజల పట్ల, రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నదని విమర్శించారు.

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. సిఐటీయు జిల్లా నాయకులు జి రాజు సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల, రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని రైతులు ఆత్మహత్యలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా కార్మికులను యజమానులకు బానిసలుగా మారుస్తున్నారని ఆయన విమర్శించారు. ఎఐటీయుసి నూజివీడు పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు సిపిఐఎం పట్టణ కార్యదర్శి ఎన్ ఆర్ హనుమాన్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో సంయుక్త కిసాన్ మోర్చా

విశాలాంధ్ర ఏలూరు: కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న కార్మిక, రైతాం గ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఈ నెల 27,28 తేదీలలో విజయవాడలో నిర్వహిస్తున్న మహా ధర్నాకు ఏలూరు ఏరియా నుంచి ఉద్యోగులు కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు సుమారు వందమంది తరలి వెళ్తున్నట్లు ఏఐటీయుసి ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం కోట దిబ్బ ఎస్ ఆర్ వన్ వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో విజయవాడ మహాధర్నా, డిసెంబర్ 9,10 తేదీలలో ఏలూరులో జరుగుతున్న ఏఐటియుసి ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ ప్రచార, ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 103 సంవత్సరాలుగా ఎఐటియుసి నిర్వహించిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తూ తిరిగి 12 గంటల పని దినాన్ని ప్రవేశపెడుతున్న విధానాన్ని నిరసిస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేసే విధానాల్ని వ్యతిరేకిస్తూ, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు ,సిహెచ్ హరినాథ్ బాబు, దుర్గారావు, వెంకట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఏఐటియుసి ఏలూరు ఏరియా కమిటీ సమావేశం ఏరియా అధ్యక్షులు కె కృష్ణమాచార్యులు అధ్యక్షతన జరిగింది. కృష్ణమాచార్యులు మాట్లాడుతూ విజయవాడ మహా ధర్నాకు ఉద్యోగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఏఐటియుసి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, భజంత్రీ శ్రీనివాసరావు, ఏఐటియుసి ఏలూరు ఏరియా నాయకులు జోగి నాగేశ్వరరావు, కాటూరి శ్రీధర్, పుప్పాల శ్రీనివాస రావు మాట్లాడారు.

రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు కృషి

విశాలాంధ్ర-టీ నరసాపురం: రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు కృషి చేస్తానని జడ్పీటీసీ సభ్యులు సామంత పూడి బాల సూర్యనారాయణ రాజు అన్నారు. బొర్రంపాలెం గ్రామంలోని సచివాలయం 1 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథి సూర్యనా రాయణరాజు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం బొర్రంపాలెం గ్రామ అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. బొర్రంపాలెంలో సచివాలయం 1 పరిధిలో 24 కోట్లు రూపాయలు లబ్దిదారులకు నేరుగా ఖాతాలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జమ చేశారని ఆయన తెలిపారు. బొరంపాలెంలో రోడ్లు, డ్రైనేజీలు వ్యవస్థ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాతే త్వరతగతిన పూర్తవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీను రాజు, మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్, సర్పంచ్ కలపర్తి వెంకటేశ్వరమ్మ, పడాల సత్యనారాయణ పాల్గొన్నారు.

సాధారణ ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర భీమవరం: రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా నిర్వ హించుకునేందుకు ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరు వారి బాధ్యతన సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఉద్ఘాటించారు. శనివారం స్థానిక ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సెక్టార్ ఆఫీసర్స్ మరియు సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్ కు ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికలు, ప్రశాంతంగా స్వేచ్ఛగా నిర్వహించుకునేందుకు సెక్టార్ ఆఫీసర్స్, సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్‌పై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. సెక్టార్ ఆఫీసర్స్, సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్ గా నియమించబడిన వారు నేటి నుండి ఎన్నికల సంబంధించిన విధులను నిర్వర్తించాల్సి ఉందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, భీమవరం ఆర్డీవో బి. శ్రీనివాసులు రాజు, కే ఆర్ సి సి డిప్యూటీ కలెక్టర్ బి.నారాయణ రెడ్డి, తణుకు మున్సిపల్ కమిషనర్ బి.వి రమణ, డి ఎల్ డి ఓ శివ ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

1న ఓటర్ల ఫైనల్ డ్రాఫ్ట్ పబ్లికేషన్

విశాలాంధ్ర భీమవరం: భారత ఎన్నికల సంఘం సూచించిన తేదీన అనుసరించి జనవరి 1, 2024న ఫోటో ఎలక్టోరల్ రోల్స్ ఫైనల్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకటించనున్నారని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాలో ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ చేయుటకు డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ (డీ.ఎస్.ఇ), ఫోటో సిమిలర్ ఎంట్రీస్ (పి.ఎస్.ఇ) గుర్తించి సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 6,422 డీ.ఎస్.ఇ లను, 29,026 పి.ఎస్.ఇ లను గుర్తించడం జరిగిందని, వాటికి సంబంధించి జిల్లా లోని ఓటర్ల నమోదు అధికార్లు సంబంధిత వ్యక్తులకు తపాలాశాఖ వారి ద్వారా ఫార్మేట్-ఏ లో నోటీసులను జారి చేసియున్నారనీ తెలిపారు. కావున, ఫార్మేట్-ఏ ద్వారా నోటీసులను అందుకున్న వారు ఏదైనా అభ్యంతరాలు, సందేహాలు ఉన్నచో మండల తహసిల్దార్ ఆఫీస్ లోగాని, మున్సిపల్ ఆఫీస్ లో ఉన్న హెల్ప్ డెస్క్ లో గాని అసిస్టెంట్ ఓటర్ల నమోదు అధికార్లను సంప్రదించి సందేహాలు, అభ్యంతరాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

మఠంగూడెంలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర - లింగపాలెం : మఠంగూడెం సీఎస్ఐ సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంస్థ పీఠాధిపతులు జార్జికొర్నేలస్ వీరి సతీమణి జాషువాకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కొన్నేళ్ళుగా క్రమం తప్పకుండా ఇదే రోజున సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న బందెల ఆనందరావు సామ్యేలును వీరు అభినందించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని ఆనందరావు సామ్యేలు చేస్తున్న సేవలు పేదలకు ఉపయోగపడుతుండటాన్ని పీఠాధిపతి కొనియాడారు. ప్రతీ ఒక్కరు శాంతి, ప్రేమ, దయతో జీవించాలని తెలిపారు. ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పీఠాధిపతుల దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మత బోధకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని క్రీస్తు సందేశాన్ని వినిపించారు.

భూ పంపిణీతో పేదల ఆర్థికాభివృద్ధి

- సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర కామవరపుకోట: దేశంలో భూమిలేని లక్షలాది నిరుపేద కుటుంబాలు ఉన్నాయని వారికి భూమి సరైన ఆర్థిక ప్రత్యామ్నాయమని సిపిఐ ఎన్నో పోరాటాలు నిర్వహించి లక్షలాదిమంది భూమిలో నిరుపేదలకు భూమిని పంచిన చరిత్ర ఎర్రజెండా కు ఉందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. శనివారం కామవరపు కోటలో భూ పోరాట సదస్సుకు సంబంధించిన కరపత్రాలు కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామవరపు కోట ప్రాంతంలో గల ఏఆర్ పాలెం ప్రాంతంలో 3 ఎకరాల ఫారెస్ట్ బంజరు ఉందని అందులో వెయ్యి ఎకరాలు ఉందని మొత్తం భూమిని అటవీశాఖ రెవెన్యూ శాఖ సర్వే నిర్వహించి రెవెన్యూ భూములను భూమిలేని పేద కుటుంబానికి ఒక హెక్టారు పంపిణీ చేయాలని కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు మాట్లాడుతూ 1985లో చంద్ర రాజేశ్వరరావు, దాసరి నాగభూషణరావు నాయకత్వాన జరిగిన చల్లపల్లి భూ పోరాటస్ఫూర్తితో కామవరపుకోట మండలంలో తడికలపూడి, వీరంపాలెం, ఆడమిల్లి, తదితర గ్రామాల్లో పేదలకు పంచిన ఘనత సిపిఐకి ఉందన్నారు. టీ.నర్సాపురం మండలంలోని బొర్రంపాలెం, వీరభద్రవరం తదితర గ్రామాలలోని భూస్వాములు చేతుల్లో ఉన్న మిగులు భూములను ఆక్రమించి అరెస్టులై జైలుకెళ్ళి పేదలకు భూమి పంచేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయా గ్రామాల్లోని పేదలకు భూమిని పంచామని టీవీఎస్ రాజు అన్నారు. డిసెంబర్ 4వ తేదీన కామవరపుకోట పాత సినిమా హాల్ సెంటర్ లో మండల భూ పోరాట సదస్సు జరుగుతోందని ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి వెంకటేశ్వరరావు, కుంచే వసంతరావు, పలువురు సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శి పాల్గొంటారని టీవీఎస్ రాజు తెలిపారు. భూమిలేని పేదలు ఆక్రమణదారులు ఈ సదస్సులో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మేనుగుల దుర్గారావు, ఏమండ్ర స్వామి దాసు, చలమాల శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు బివి రాఘవులు, భూ పోరాట నాయకులు బాలాజీ, నల్లమోతుల శ్రీనివాసరావు, గదుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బూత్ కన్వీనర్లకు చిరు సత్కారం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పాలకొల్లు: చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల పిలుపు మేరకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని 14 బూత్ లలో ఇంటింటికి లబ్ధి చేకూరే పథకాల నమోదు, బాండ్లు పంపిణీ కి సంభందించి నూటికి నూరు శాతం రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన 14మంది బూత్ కన్వీనర్లను శనివారం పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామా నాయుడు అభినందించారు. శాలువా కప్పి సత్కరించారు. బూత్ కన్వీనర్ల కృషి ఎప్పటికీ మరువలేమని ఎమ్మెల్యే అన్నారు.

విద్యార్థులకు వ్యాయామ పరికరాలు

విశాలాంధ్ర పాలకొల్లు: పాలకొల్లు బిఆర్.ఎంవి హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు, పాలకొల్లు కెనరా బ్యాంకు ద్వారా రూ.15 వేలు విలువచేసే వ్యాయామ ఆట వస్తువులను, క్రికెట్ కిట్టు ను, బహూకరించారు. జరిగిన సభలో కెనరా బ్యాంక్ మేనేజర్ సిహెచ్ బాల వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులకు లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. సామాన్యమైన గవర్నమెంట్ పాఠశాలలో చదివిన విద్యార్థి, కె.సత్యనారాయణ రాజు, కెనరా బ్యాంక్ సీఈవోగా ఉన్నత స్థానంలో ఉన్నారన్నారు. అలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఇన్చార్జ్ ఉపాధ్యాయులు యు. పెద్దిరాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కెల్ల పెద్దిరాజు, స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ రాయపూడి భవాని ప్రసాద్, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ వి.ఉదయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు అంకాని శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ కోఆర్డినేటర్ తోకల జనార్దన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-టీ నరసాపురం: విద్యార్థులు రాజ్యాంగం పట్ల అవగాహన తెంచుకోవాలని బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అలీ తెలిపారు. స్థానిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన గ్లోబ్, సౌర కుటుంబం వంటి నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాజ్యాంగం ప్రాముఖ్యత, విశిష్టత పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పటిష్టంగా రెవెన్యూ శాఖ : మంత్రి ధర్మాన

విశాలాంధ్ర జంగారెడ్డిగూడెం: రాష్ట్రంలో రెవెన్యూ శాఖను మరింత శక్తివంతంగా తయారుచేయడానికి కొత్తచట్టాన్ని తెస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖా మాత్యులు ధర్మాన ప్రసాదరావు చెప్పారు. జంగారెడ్డి గూడెంలో రూ.1.75 కోట్లతో నిర్మించిన జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ కార్యాలయ నూతన భవనాన్ని శనివారం ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు ఉన్నమట్ల ఎలీజా, తెల్లం బాలరాజు, తలారి వెంకట్రావు, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐటిడిఏ పిఓ యం. సూర్యతేజ, ఆర్డీవో కె.అద్దయ్య, టిటిడి బోర్డు సభ్యులు మేకా శేషుబాబు, మునిసిపల్ చైర్మన్ బత్తిన నాగలక్ష్మి, స్టేట్ ఫుడ్ కమీషన్ సభ్యులు గంజిమాల దేవి, వైస్ చైర్మన్ కంచర్ల వాసవి రత్నం, జడ్పీటిసి పి.బాబ్జీ, యంపిపి కొదమ జ్యోతి, క్రిష్టియన్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పందు జగదీష్ ,తదితరులు పాల్గొన్నారు. ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ కంక్లూజిన్ టైటిల్ పేరుతో ఇప్పుడిస్తున్న హక్కులు సంపూర్ణం కాదని సివిల్ కోర్టుల్లో సవాళ్లకు అవకాశాలన్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజుల్లో కేవలం హైకోర్టులో మాత్రమే జవాబుదారిగా రెవిన్యూ యాక్ట్‌ను తెస్తున్నామన్నారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెంలో కోటి 75 లక్షలతో ఆర్డిఓ కార్యాలయాన్ని నిర్మించుకోగా మరిన్ని నిధులతో గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లీనిక్‌లు, రైతు భరోసాలు వంటి ఎన్నో అభివృద్ధి పనులను కూడా పూర్తిచేసుకున్నామన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల వరకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయగా జిల్లాలో సుమారు లక్ష ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పేదల సొంతింటి కల సాకారం చేస్తున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలో భూములు రీసర్వే పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఈ రీసర్వే మూలంగా భూములు సరిహద్దులు, సివిల్ తగాదాలు తావు ఒడదన్నారు. రెవిన్యూశాఖలో ఎన్నో వినూత్నమైన సంస్కరణలు చేపట్టడం ద్వారా మరింత పారదర్శకమైన సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

వంట సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రిని అందజేస్తున్నట్లు ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం పేట కలిదిండి లో ఎంపీపీ పాఠశాలకు వంట సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద స్కీం కింద మండలంలో 66 ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు వంట ఏజెన్సీలకు అందజేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. దినతేజ్, ఎంఈఓ పి. ప్రభాకర్ సర్పంచి మసిముక్కల. మారుతీ ప్రసన్న, ఎంపీటీసీ చాంద్ భాష ,హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - భీమవరం: నిబద్ధతతో చక్కని వాతావరణంలో పని చేసినప్పుడే మంచి ఫలితాలను సాధించగలమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలోని శ్రీరామపురం బి.ఎస్.ఎన్.ఎల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక జిల్లా న్యాయస్థానముల సముదాయము ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, పశ్చిమ గోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి గౌరవనీయులైన జస్టిస్ బి.కృష్ణ మోహన్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.వి. శేష సాయి సంయుక్తంగా ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సి.పురుషోత్తం కుమార్, భీమవరం పట్టణం మూడవ అడిషనల్ డిస్టిక్ జడ్జి పి.శ్రీసత్య దేవి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ తాత్కాలిక కోర్టు సముదాయం చాలా బాగా తయారైందని, శాశ్వత భవనాలు మరింత అందంగా ఉంటాయి అనడంలో సందేహం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో ఎయిర్ కండిషన్స్ ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందన్నారు. నూతన కోర్టు సముదాయంకు శంకుస్థాపన చేసు కోవడానికి, ప్రారంభించడానికి మనందరం కలిసికట్టుగా కృషి చేద్దాం అన్నారు. ఉభయ పశ్చిమగోదావరి జిల్లాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సి.పురుషోత్తం కుమార్ మాట్లాడుతూ భీమవరం న్యాయస్థానాల సముదాయమును తాత్కాలికంగా బిఎస్ఎన్ఎల్ ప్రాంగణానికి తరలించే క్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి కృష్ణమోహన్, జస్టిస్ ఏవి శేష సాయి వారు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం పట్టణం మూడవ అడిషనల్ డిస్టిక్ జడ్జి పి.శ్రీసత్య దేవి, సీనియర్ సివిల్ జడ్జి బి. అప్పలస్వామి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.పవన్ కుమార్, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డి.ధనరాజ్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, BALE VENKATA NAGESWARARAO (NEW NAME), S/o NAGARAJU, Previously called BALE NAGESWARA RAO (OLD NAME), Resident of H.No. 2-2, Ganganamma Temple Street, Chatakaya Village, Kalidindi Mandal, Eluru Dist,A.P-521 340, Now Changed my name from BALE NAGESWARARAO (OLD NAME) to BALE VENKATA NAGESWARARAO (NEW NAME), Today onwards Use my New Name for all further Transactions.

CHANGE OF NAME

I, AKULA SRINIVASARAO (NEW NAME), S/o SATYANARAYANA, Previously called AKULA SRINU (OLD NAME), Resident of H.No. 5-15 H, Ramalayam Street, Pedalanka Village, Kalidindi Mandal, Eluru Dist, A.P-521 344 Now Changed my name from AKULA SRINU (OLD NAME) to AKULA SRINIVASARAO (NEW NAME), Today onwards Use my New Name for all further Transactions.

CHANGE OF NAME

I, BALE LAKSHMI (NEW NAME), W/o NAGARAJU, Previously called BALE SRI LAKSHMI (OLD NAME), Resident of H.No. 2-2, Ganganamma Temple Street, Chatakaya Village, Kalidindi Mandal, Eluru Dist, A.P-521 340 Now Changed my name from BALE SRI LAKSHMI (OLD NAME) to BALE LAKSHMI (NEW NAME), Today onwards Use my New Name for all further Transactions.

CHANGE OF NAME

I, DUNNA ANJALI DEVI (NEW NAME), W/o JAGADISH, Previously called DUNNA ANJALI (OLD NAME), Resident of H.No. 4-131, Harijana Peta, Prathipadu Village, Pentapadu Mandal, W.G.Dist, A.P-534 146 Now Changed my name from DUNNA ANJALI (OLD NAME) to DUNNA ANJALI DEVI (NEW NAME), Today onwards Use my New Name for all further Transactions.

అవినీతికి పాల్పడ్డ అధికారిని సస్పెండ్ చేయండి

: ఎమ్మెల్యే నిమ్మల

(విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు మున్సిపాలిటీలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేశారు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు. శనివారం పాలకొల్లు మున్సిపల్ కార్యాలయంలో ఆయన మీ మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్న అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోవడం లేదన్నారు. మొక్కుబడిగా ట్రాన్స్ఫర్ అని చేస్తున్నారన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలను ఆయన మీడియా ముందు ఉంచారు. అవినీతికి పాల్పడిన అధికారి ఎంతటి వారైనా తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

వైసీపీ ప్రభుత్వం పతనం తథ్యం

- టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు

విశాలాంధ్ర ఏలూరు: వైసిపి పతనం తథ్యం అని టిడిపి ఎస్ సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు తెలిపారు. శనివారం స్థానిక టొబాకో మర్చంట్ కళ్యాణ మండపంలో దళితులపై దాడులకు నిరసనగా దళిత శంఖారావం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎస్ రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, జగన్ను రాజకీయ సమాధి చేయాలన్నారు.రాష్ట్రంలో దళితులపై దాడులు నానాటికి పెరుగుతున్నాయన్నారు. సాక్షాత్తు హోం మంత్రి ఇలాకాలో దొమ్మేరులో వైసీపీకి చెందిన మహేంద్ర ఆత్మహత్య చేసుకుంటే దిక్కే లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో కోటి మంది దళితుల జనాభా ఉన్నా నేటికీ వివక్షత కొనసాగుతుందన్నారు. వెనుకబాటుతనంలో ఉన్న జాతి పోరాటం చేస్తే తప్ప అభివృద్ధి చెందదన్నారు. ప్రస్తుత పాలనలో దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, నిత్య కృత్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత జాతి అభివృద్ధి కోసం భయాన్ని విడనాడి పోరాటాలు చేస్తేనే మునగడ ఉంటుందని లేదంటే నిర్వీర్యం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో ఆలోచన చేయాలన్నారు. దళితులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని బానిసత్వాన్ని పోగొట్టుకోవాలన్నారు. చరిత్రను తిరగరాయాలని కోరారు. దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. టిడిపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కేఎస్ జవహర్, మాజీ మంత్రి పీతల సుజాత, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి మద్దిపాటి వెంకటరామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, ఆకుమర్తి రామారావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు యాళ్ల సుజీరావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చుక్క సాయిబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ సమన్వయ కమిటీ నాయకులు నేతల రవి, పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పీతల శ్రీనివాస్, తెదేపా నాయకులు బొమ్మజీ అనిల్, తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉన్న మట్ల సునీత తదితరులు ప్రసంగించారు.

దాళ్వా పంటలకు కార్యాచరణ ప్రణాళికలు

విశాలాంధ్ర ఏలూరు: దాళ్వాలో నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలు వేసుకోవలసినదిగా, బోర్ల క్రింద వరి పంటను వేయవద్దని రైతాంగానికి జిల్లా వ్యవసాయశాఖాధికారి వై.రామకృష్ణ సూచించారు.నవంబరు నెల రైతు భరోసా శిక్షణ, సందర్శనకార్యక్రమం శనివారం ఏలూరు వ్యవసాయశాఖ కార్యాలయంలో విజయరాయి వ్యవసాయ పరిశోధనాకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.కె.మోహనరావు, జిల్లా వ్యవసాయ అధికారి డా.వై.రామకృష్ణ, వారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏలూరులోని 7వ్యవసాయ డివిజన్ల సహాయ వ్యవసాయ సంచలకులువారు పాల్గొనడం జరిగింది. వారి వారి సబ్ డివిజన్ లలో నెలకొన్న పంటల స్థితి గతులు, వాతావరణ పరిస్థితుల గురించి తెలియజేస్తూ వివిధ సమస్యలను వ్యక్తపరిచారు. అపరాలలో విత్తన శుద్ధి ఆవశ్యకత మరియు కలుపు యాజమాన్యం, పంట రకాల గురించి డా. వి.సుజాత కో-ఆర్డినేటరు , ఏరువాక కేంద్రం, ఏలూరు వారు తెలియజేస్తు రైతులకు సూచించవలసినదిగా కోరారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు పోర్టాంజియ ద్యూయో (సయాంట్రనిలిప్రోల్ ం థయోమిథాక్సామ్) (6 గ్రా/కే.జి. విత్తనానికి) తో విత్తన శుద్ధి చేయవలసినదిగా, తర్వాతి దశలలో స్పైనోటేరం 100 మి.లీ./ఎకరానికి లేదా సయాంట్రనిలిప్రోల్ 80.మి.లీ./ఎకరానికి పిచికారీ చేయవలసినదిగా డా. కె.ఫణి కుమార్ సూచించారు.

రెల్లి కులస్తులకు స్మశాన వాటిక కేటాయింపు

విశాలాంధ్ర పెంటపాడు: మండలం పెంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలో గల రెల్లి కులస్తులకు 35 సం ""ల క్రితం నుండి స్మశాన వాటిక లేదు, ఎప్పటికి అప్పుడు రెల్లి కులస్తులం అందరు ప్రభుత్వాలతో పోరాడిన గత ప్రభుత్వాలు స్థలం కేటాయించలేదని,ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం లో ఉపముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా 10 సెంట్లు స్థలాన్ని కేటాయిస్తూ పట్టాను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రెల్లి కులం నాయకులు తాడికొండ వాసు మాట్లాడుతూ స్మశాన వాటికను కేటాయించిన ఉపముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మదాయ శాఖా మంత్రి కొట్టు కు, రెల్లి కులస్తులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరిచిన పెంటపాడు గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళకు, మాకు ఈ స్మశాన వాటిక రావడానికి ముఖ్య కారణం సిపిఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వద్దాది మధుసూదన్, జిల్లా నాయకులు ధనాల శంకర్, భౌరిశెట్టి శ్రీను, తాడేపల్లిగూడెం రెల్లి కులం నాయకులు ధనాల దానయ్య, టి. జయరాం, టి. శ్రీను, బి. లక్ష్మికిషోర్, కోటి, కోన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పూజలు

విశాలాంధ్ర, వీరవాసరం: కార్తీక త్రయోదశి సందర్భంగా రాయకుదురులో వేంచేసి యున్న శ్రీ ఉమా మూలేశ్వరస్వామి దేవస్థానం శివాలయం లో బ్రహ్మశ్రీ నుదురుపాటి కోదండ రామమూర్తి శ్రీమతి సీతామహాలక్ష్మి వేద పరిరక్షణ సమితి రాయకుదురు, హైదరాబాద్ వారిచే మూలేశ్వర స్వామి వారికి వివిధ రకాల పళ్ళరసాలతో అభిషేకాలు, రుద్రాభిషేకము, లక్ష బిల్వార్చన వినాయకునికి గరిక పూజ, పార్వతి దేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన అనంతరం దేవేరులకు వివిధ రకాల పుష్పములతో అలంకరణ, అనంతరం12 రకాల దివ్య హారతులు సమర్పించినారు. రాయకుదురు తోపాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన 15 మంది వేద పండితుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. సాయంత్రం ఆలయంలో నిర్వహించిన జ్యోతిర్లింగార్చన భక్తులను ఆకట్టుకుంది. పూజలు, అభిషేకాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కాయల నానిబాబు, బ్రహ్మశ్రీ నుదురుపాటి గంగాధర శాస్త్రి, బ్రహ్మశ్రీ భానుమూర్తి, బ్రహ్మశ్రీ రామ శర్మ, బ్రహ్మశ్రీ గణపతి, బ్రహ్మశ్రీ సతీష్ కుమార్ శర్మ, బ్రహ్మశ్రీ నియోగిశాస్త్రి, ఆలయ అర్చకులు శంకరమంచి రఘురాం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యమే ప్రభుత్వానికి చెడ్డపేరు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రభుత్వానికి చెడ్డపేరు మండల సమావేశంలో సభ్యుల ధ్వజం అధికారులు సరియైన సమాచారం సభ్యులకు అందిచకపోవడం వల్ల ఎక్కడ ఏ విధమైన పనులు చేపట్టాలో తమని ఎన్నుకున్న ప్రజలకు చెప్పలేక పోవడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఎంపిటిసిలు, సర్పంచులు ధ్వజమెత్తారు. శనివారం ఉప్పలగుప్తం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దంగేటి అచ్చుత జానికి అధ్యక్షతన జరిగిన సమావేశం వాడి వేడిగా జరిగింది. అధకారులు సరియైన నివేధికలు ఇవ్వకపోవడంవల్ల వేటికి ఎన్ని నిధులు విడుదలైంది సభ్యులకు తెలియడంలేదని జడ్పిటిసి గెడ్డం సంపదరావు మాట్లాడుతూ ప్రతి అధికారి వారిశాఖల ద్వారా చేపడుతున్న పనులపై సమగ్ర నివేధికతో సమావేశాలకు రావలసివుందని ఆ విధంగా రానివారి పట్ల కతఠినంగా వ్యవహరించక తప్పదని ఆయన అన్నారు. మండలంలో సన్నవిల్లి ఎన్ కొత్తపల్లి పెదగాడవిల్లి గ్రామాలలో బియ్యం సరఫరా సక్రంగా జరగడం లేదని ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు ఆరోపిస్తు బియ్యం సరఫరా చేసేందుకు నియమించిన వారిని తొలగించాలని డిమాండ్ చేసారు.

యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - మామిడికుదురు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్రను విజయవంతం చేయాలి అని పి.గన్నవరం నియోజకవర్గ టూ మేన్ కమిటీ సభ్యులు నామన రాంబాబు తెలిపారు. శనివారం పాసర్లపూడి గ్రామంలో పి.గన్నవరం నియోజకవర్గ స్థాయి టిడిపి జనసేన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ అధికార పార్టీ అక్రమ అరెస్టులతో నిలిచిన లోకేష్ పాదయాత్ర పున ప్రారంభం అవుతున్న తరుణంలో టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపికి మద్దతు ఇచ్చి ఇరుపార్టీలు ఉమ్మడి కార్యచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని దీనిలో భాగంగానే కోనసీమ జిల్లాలో జరిగే యువ గళం పాదయాత్రలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో రావాలని కోరారు. ఉమ్మడి పార్టీల నాయకులు ఆయా గ్రామాల నుండి భారీ సంఖ్యలో జన సమీకరణ చేయాలని పొదలాడలోని శుభం గ్రాండ్ ఫంక్షన్ హాల్ వద్ద స్వాగతం పలకాలని అనంతరం తాటిపాకలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొని పార్టీ గలాన్ని వినిపించాలని అన్నారు. బహిరంగ సభ అనంతరం పాశర్లపూడిలో రాత్రి బస చేస్తారని, మర్నాడు ఉదయం పాదయాత్ర తిరిగి ప్రారంభం అవుతుందని వైనతేయ వారధి మీదుగా అమలాపురం నియోజకవర్గంలోకి యువ గళం పాదయాత్ర చేరుకునే వరకు ఇరుపార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు జాలెం శ్రీనివాసరాజా, టిడిపి నేతలు డొక్కా నాగబాబు, మోకా ఆనంద సాగర్, బోనం బాబు, మద్దాల కృష్ణమూర్తి, చుట్టుగుళ్ల కిషోర్, జనసేన నేతలు శిరిగినీడి వెంకటేశ్వరరావు, అడబాల తాతకాపు, కంకిపాటి నరసింహారావు, కొమ్ముల జంగమయ్య, తుండూరు బుజ్జి, కొమ్ముల కొండలరావు ఉన్నారు.

రామాలయ భూమి పూజలో కురసాల

విశాలాంధ్ర - కరప : కరప గ్రామం నక్కవారిపేటలో ఆలయ కమిటీ సభ్యులు సాదే వీర రాఘవులు నక్క సత్యనారాయణ, గుబ్బల సత్తిబాబు ఐనవిల్లి శ్రీనుబాబు, బళ్ళ ఉదయ్ కుమార్, గుబ్బల లోవరాజు, నక్క కృష్ణ, మోకన రాజు, గొడుగు శ్రీను ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన రామాలయ భూమి పూజ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కమిటీ సభ్యులు కురసాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేద పండితులు అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు చాగంటి సూరిబాబు శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కురసాల సత్యనారాయణ మాట్లాడుతూ రామాలయం నిర్మాణం నా చేతుల మీద జరగడం నా పూర్వజన్మ సుకృతం అని కొనియాడారు. అనంతరం నక్కవారిపేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహాని స్లాబ్ వేసేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, వైస్ ఎంపీపీ భీమేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సాదె ఆశాజ్యోతి కుమార్ నెడ్ కేఫ్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి వీర రాఘవులు తాసిల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, ఎంపీడీవో కే అప్పారావు, డిప్యూటీ తాసిల్దార్ అనిల్, ఆర్ఐ మాసరావు, రెడ్డిపల్లి నారాయణరావు, చాగంటి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మార్వో చింత శివరామకృష్ణ, చింత ఈశ్వరరావు, చింత బుజ్జి, సవిలే రాజేష్, చిన్నం వెంకటేశ్వరరావు, నక్క విద్యాసాగర్, కేవివి సత్యనారాయణ, దేవుడ జమిందార్, గంధం పెదబాబు, గొర్రెల వెంకన్న, భోగి రెడ్డి సూర్యనారాయణ, మురళి, నక్క సత్తిబాబు, శ్రీను, గోవిందు, అంజి తదితరులు పాల్గొన్నారు.

27న నగర పంచాయతీ సమావేశం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 27న ఏర్పాటు చేసినట్లు కమిషనర్ జి లోవరాజు తెలిపారు. ఉదయం 11 గంటలకు నగర పంచాయతీ సమావేశపు మందిరంలో సమావేశం జరుగుతుందని అన్ని శాఖల అధికారులు కౌన్సిలర్స్ హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

30వరకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కాకినాడ : ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా కాకినాడ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్నామని సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. శనివారం కాకినాడలోని రమణయ్యపేటలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని శిబిరాలను ప్రారంభించామన్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. జీవన శైలిలో మార్పులు, రోజువారీ ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్ణీత సమయంలో వ్యాయామం, ప్రాణాయామం వంటివి ఎంత అవసరమో వివరిస్తున్నామని చెప్పారు. బీపీ, షుగర్తో బాధపడేవారు వైద్యులు, డైటీషియన్ల సూచనలను పాటించాలని కోరారు. తద్వారా మంచి ఫలితాలు లభిస్తాయన్నారు. ఉచిత వైద్య శిబిరాల్లో ఎటువంటి రుసుము లేకుండా ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు చేస్తున్నామని వెల్లడించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పట్ల ప్రేమగా మెలగాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ స్థానిక గాంధీనగర్ అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో క్లబ్ కోశాధికారి అలై కొత్త మెహెర్ శ్రీరాములు తండ్రి వర్ధంతి సందర్భంగా వారి ఇంటి వద్ద పేద, అనాథ బాలలకు అన్నదానం నిర్వహించి పెన్నులు, పుస్తకాలు, స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా క్లబ్ పూర్వ గవర్నర్ అలై కె మునిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ శ్రీరాములు తండ్రి వర్ధంతి సందర్భంగా పిల్లలను ఇంటి వద్దకు పిలిచి భోజనం పెట్టడం అనేది చాలా అభినందించదగ్గ విషయమని సాధారణంగా ఆశ్రమాల వద్దకు వెళ్లి వారికి అన్నదానాలు చేయడం జరుగుతుందని కానీ ఇంటి వద్దకు పిలిచి వారికి ఆప్యాయంగా మనం అన్నం పెట్టడం వలన బంధువుల ఇంటికి వచ్చిన భావన మనసులో ఏర్పడి వారు ఆనందంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కె శ్యామల, దివ్యేష్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అలై కే సతీష్, జెడ్సి అలై మన్యం దుర్గ సుభద్ర, క్లబ్ జాయింట్ సెక్రటరీ అలై మద్దా వికాష్, డీసీ అలై ముద్దున వెంకటేష్, అలై కట్టా జగన్ మోహన కిషోర్, అలై సిహెచ్ గణేష్ పాల్గొన్నారు.

కాట్రేనికోనలో తాచుపాము దర్శనం

స్నేక్ క్యాచర్ వర్మ పట్టివేత

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన గ్రామంలోని రజకుల వీధిలో భారీ త్రాచు పాము శనివారం మధ్యాహ్నం ఓ ఇంటిలో దర్శనమివ్వడంతో స్థానికులు భయభ్రాంతులయ్యారు. త్రాచు పాము సమాచారాన్ని భీమనపల్లికి చెందిన స్నేక్ క్యాచర్ వర్మకు తెలపడంతో ఆయన హుటా హుటిన కాట్రేనికోన వచ్చి ఇంటిలోని పామును డబ్బాలో బంధించారు. చుట్టుపక్కల వారు పామును చూడడానికి తరలివచ్చారు. పాము దొరకడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. స్నేక్ క్యాచర్ వర్మ మాట్లాడుతూ సురక్షిత ప్రదేశంలో పామును వదిలిపెడతానని తెలిపారు.

ఎగైనెస్ట్ విమెన్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ ఆఫ్ ఫార్మసీ, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా విద్యార్థులకు మరియు మహిళా అధ్యాపకులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం డిఎస్పి కె లతా కుమారి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా లతా కుమారి మాట్లాడుతూ మహిళలు సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళలకు ఆర్థిక స్వతంత్రం కలిగి ఉండాలని, ముఖ్య నిర్ణయాలను తీసుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గృహ హింస గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డా కె రవి శంకర్ ముఖ్య అతిథి లతా కుమారికి ఆదిత్య మెమొంటో అందజేశారు. ఈ సదస్సులో ఇంటర్నల్ కంప్లైంట్ కో ఆర్డినేటర్ ఏ శ్వేతా, మహిళా ఉపాధ్యాయులు, మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

వరి కోతలు వాయిదా వేయాలి

వ్యవసాయ శాఖాధికారి పి.గాంధీ

విశాలాంధ్ర - శంఖవరం : వచ్చే నాలుగు రోజులూ తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని శంఖవరం మండల వ్యవసాయ శాఖ అధికారి పి గాంధీ సూచించారు. శంఖవరంలో వరి నూర్పుడిలను రైతులతో పరిశీలించి సూచనలు ఇచ్చారు. తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కోసిన పంటను కుప్పగా చేసుకోవాలని లేదా నూర్చు కోవాలని కోరారు. నూర్చిన ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని, సాధారణ వరి రకం 75కి.లకు రూ.1637 మరియు ఏ- గ్రేడ్ రకం 75కి.లకు రూ.1652 చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుంది అని వివరించారు. రబీ వరి సాగు నీటి అనుకూలతను బట్టి నారు నాటే పద్దతి లేదా వెదజల్లే పద్దతిలో డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలి అని తెలిపారు. అపరాలు వరి మాగాణిల్లో డిసెంబర్ 15లోగా వేసుకుంటే మంచి దిగుబడి పొందవచ్చు అని వివరించారు. ఏఓ వెంట రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలు, ఫార్మసి పాలిటెక్నిక్ మరియు బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలల్లో ఆయా ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు "రాజ్యాంగం ఆవశ్యకత " అనే అంశం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయా కళాశాల ప్రిన్సిపల్స్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగ యొక్క ఆవశ్యకత, ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు గురించి వివరించారు. అలాగే రాజ్యాంగం రూపకల్పన అందు పొందుపర్చిన అంశాలు గురించి విద్యార్థులకు చర్చాగోష్టి ద్వారా వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరు జాతీయ జెండా, జాతీయ గీతాన్ని, రాజ్యరంగాన్ని గౌరవించాలని తెలియజేసారు. ప్రిన్సిపల్స్ డా ఎం శ్రీనివాస రెడ్డి, డా డోలా సంజయ్, డా ఆదిరెడ్డి రమేష్, డా కె రవిశంకర్, డా డి సతీష్ కుమార్, డా సంజయ్ కుమార్, విలాస్ చవాన్, ఎస్టివిఎస్ కుమార్, ఆయా కళాశాలల వివిధ విభాగాల అధిపతులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

కుండలేశ్వరంలో పశువుల హెల్త్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఆరోగ్యశ్రీ కార్డుల తరహాలో పశువులకు సైతం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కార్డులు అమలు చేస్తుందని పశుసంవర్ధక శాఖ కాట్రేనికోన మండల పశువైద్యాధికారి డాక్టర్ యామిని అన్నారు. శనివారం మండలంలోని కుండలేశ్వరం పంచాయతీ రైతు భరోసా కేంద్రం వద్ద పశువిజ్ఞాన బడి నిర్వహించి రైతులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు అందజేశారు. డాక్టర్ యామిని మాట్లాడుతూ పశువులు జీవాలు కలిగిన పశుపోషకులకు పశు ఆరోగ్యకారులు పొంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు వైద్యం ఆరోగ్య సంరక్షణ చర్యలు కృత్రిమ గర్భధారణ మరియు వ్యాధి నిరోధక టీకాలు అన్ని ఈ కార్డు ద్వారా సేవలు అందిస్తారని మరియు పాడి పశువుల యొక్క వివరాలు అన్ని ఈ కార్డులో నమోదు అయ్యి ఉంటాయని తెలియజేసినారు. అలాగే ఈ కార్డు పూర్తిగా రైతు వివరాలతో ఆన్లైన్ చేయబడి ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్డుపై హలోగ్రం స్టిక్కర్ ఉంటుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు, పశుసంవర్ధక సహాయకులు గొలకోటి గాంధీ పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ సామాజిక బాధ్యత

విశాలాంధ్ర - అమలాపురం : విద్యార్థినీ విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ను మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించుకుంటూ అవగాహన పెంపొందించుకునేందుకు వీలుగా భారతీయ స్టేట్ బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు మంజూరు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. స్థానిక పట్టణ పరిధిలోని మద్దాలి వారి పేట సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం నెంబర్ 3కి టెలివిజన్ను భారతీయ స్టేట్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేయగా ఆ యొక్క టెలివిజన్ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక అవసరాలైన విద్య వైద్య రంగాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద నిధులు అందించి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించి కీలకంగా వ్యవహరిం చాలని కార్పొరేట్ సంస్థలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ వీవీపీ నాయుడు, 14వ వార్డు కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు, పదో వార్డ్ కౌన్సిలర్ దుర్గాబాయి, భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రతినిధి రమేష్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి, వసతి గృహ సంక్షేమ అధికారి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బి.యశ్వంత్కు సిల్వర్ మెడల్

విశాలాంధ్ర - అమలాపురం : కర్నూల్లో జరిగిన అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 67 కేజీల భాగంలో అమలాపురం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్కి చెందిన బి యశ్వంత్ స్నాచ్ 86 కేజీలు, క్లీన్ అండ్ జర్క్ 110 కేజీలు మొత్తం 196 కేజీతో రాష్ట్ర స్థాయి పోటీల్లో రెండో స్థానంలో సాధించి సిల్వర్ మెడల్ను గెలుచుకున్నాడు. అలాగే 61 కేజీలు విభాగంలో పి తరుణ్ తేజ 115 కేజీలు బరువెత్తి నాలుగు స్థానాన్ని గెలుచుకున్నాడు. ఈ ఇరువురికి క్రీడాకారులను కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు యనమల కృష్ణ పద్మరాజు, అసోసియేషన్ సభ్యులు చీకురుమేల్లి కిరణ్ కుమార్, ఎంవి సముద్రం, పోనకల దుర్గాప్రసాద్, బి అప్పన్న మరియు హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ క్రీడాకారులందరూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారని కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు వెల్లడించారు.

నాటు సారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టీ నరసాపురం: అక్రమంగా తెలంగాణాకు నాటు సారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి నట్లు ఎస్ ఐ బి సురేంద్ర కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా నాటు సారాయి తరలివస్తున్నారనే సమాచారంతో తన సిబ్బందితో తెలంగాణా సరిహద్దు లంకాలపల్లి చెక్ పోస్టు వద్ద శనివారం తనిఖీలు నిర్వహించి రెండు లీటర్లు నాటుసార స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

రామకోటయ్య గూటికి చిన్నంపేట మాజీ సర్పంచ్

విశాలాంధ్ర చాట్రాయి: రామకోటయ్య గూటికి చిన్నంపేట మాజీ సర్పంచ్ కునికేరి నాగమల్లేశ్వరరావు (డాక్టర్ బాబు) చేరుకున్నారు. కాట్రా మండలం చిన్నంపేట గ్రామానికి చెందిన చిన్నంపేట గ్రామపంచాయతీ సర్పంచ్గా పనిచేశారు. ఆర్ఎంపీ వైద్యుడిగా చుట్టుపక్కల గ్రామాలతో మంచి ప్రజా సంబంధాలు కలిగిన వ్యక్తి. శనివారం వారి నివాసానికి రామకోట వెళ్లి తనతో కలిసి పని చేయాలని కోరడంతో కునికేరి నాగమల్లేశ్వరరావు సానుకూలంగా స్పందించారు. రామకోటయ్య డాక్టర్ బాబు ను చాలువతో సత్కరించారు.

అభివృద్ధికి సీఎం కృషి

విశాలాంధ్ర - ఆకివీడు: ప్రతి సామాన్యుడి సంక్షేమం, ప్రతి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని. డిసిసిబి చైర్మన్, ఉండి నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. శనివారం మండలంలోని ఐ భీమవరం గ్రామంలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందే విధంగా వాలంటరీ వ్యవస్థ ద్వారా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నిత్యం రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించే ముఖ్యమంత్రి అన్నారు. జగన్ రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి బ్రహ్మరథం పడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆకివీడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేక్ రసూల్ బిబి హుస్సేన్, జడ్పిటిసి ఎండగండి శ్రీను, ఎంపీపీ కటారి జయలక్ష్మి, ఐ భీమవరం గ్రామ సర్పంచ్ గాలి సామ్రాజ్యం, గొట్టుముక్కల బాబ్జి రాజు, అల్లూరి సుబ్బరాజు, తస్సెల్ రాజు, కమతం మహేష్, అద్దంకి ప్రసాద్, ఎల్ వి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు,, ఎంపీపీ విజయ నరసింహారాజు అన్నారు. శనివారం భీమవరం మండలంలోని తాడేరు గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి. అనంతరం మాట్లాడుతూ. వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల శ్రేయస్సు కోసం రైతు భరోసా కేంద్రాల ద్వారా 13,500 పెట్టుబడినిది రైతు శ్రేయస్సు కోసం 0 వడ్డీ చేయడమే కాకుండా మధ్యవర్తులు దళారులు లేకుండా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ప్యాడ్ సీఈవో ఎన్.వి సుబ్బారావు,భీమవరం మండల వైసిపి యూత్ కన్వీనర్ కామన మహేష్,జిల్లా వ్యవసాయ అడ్వైజర్ కమిటీనెంబర్.కుటుంబరావు, ఏఎంసీ మెంబర్ కట్టేటి వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడపరాదు

- ఎస్ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - గణపవరం: విద్యార్థులకు రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమం గణపవరం చైతన్య స్కూల్ విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గణపవరం ఎస్ఐ వేములవెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు 18 సంవత్సరాలు లోపు ఉన్నవారు వాహనములు నడపరాదని అది చట్టరీత్యా నేరం కింద పరిగణించబడుతుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను రోడ్డుమీదప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్ ను పాటించాలని అన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎటువంటి నియమ నిబంధనలు పాటించాలని విద్యార్థులకు ఎస్ఐ వివరించారు. విద్యార్థులు రోడ్డు భద్రత గురించి ఫ్లెక్సార్లు పట్టుకుని స్లోగన్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు రాంప్రకాష్, ఏజీఎం పార్థసారథి, కోఆర్డినేటర్ రామారావు, అకాడమిక్ డీన్ ఏసుబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర-ముసునూరు: మహిళలు అన్నిరంగాల్లో ముందుంజలో వుండాలని ముసునూరు మండల ఏపిఎం కుంటం బాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ముసునూరు గ్రామంలో మండల పరిషత్ కార్యాలయం నుండి మండపం సెంటర్ వరకు మహిళ సమైఖ్య సభ్యులతో కలిసి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ మహిళలు గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం అన్ని రంగాల్లో ముందు వరుసలో వుంటు న్నారని, అదేవిధంగా మహిళల పై జరిగే ఆపరోధిక చర్యలునివారించడానికి ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు పెట్టిన అగడం లేదని,ఇంకా మరోన్నే ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళులు పాల్గొన్నారు.

మహాత్ముడి కలలు సాకారం

విశాలాంధ్ర-ముసునూరు : మహాత్మగాంధీ కలలు సాకారం చేయ దానికి ఆంధ్రరాష్ట్రానికి జగన్మోహన్రెడ్డి లాంటి ముఖ్యమంత్రి కావడం మన అదృష్టమని జడ్పటిసి డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయనలు కోని యాడారు. శనివారం మండల కేంద్రమైన ముసు నూరు 1 సచివాలయం పరిధిలో ఎంపిడిఒ జి.రాణి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయం -1 పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి ప్రణాళిక బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు మల్బారి నాగవల్లే శ్వరరావు,ఎంపిపి కోండా దుర్గాభవానీ వెంకట్రావ్,రేగుల గోపాలకృష్ణ,తులిమెల్లి రంగారావు ,ఒపిఆర్డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు,జూని యర్ సన్నీరాజన్,పంచాయితీ కార్యదర్శిలు ఆరేపల్లి వెంకటేశ్వరరావు,ముప్వ స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వాడపల్లి గ్రామంలోని స్వామివారి గోవింద స్వరాలతో మార్మోగిన చందన వెంకన్న క్షేత్రం కోనసీమ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్ర నలుదిక్కుల నుండి భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్నను దర్శించుకున్న దివ్య ఆశీస్సులు పొందుతున్నారు.